నాటుసారా, గంజాయి రవాణాపై నిఘా

● సారా తయారీ కేంద్రాలపై వరుస దాడులు ● రాష్ట్రంలోకి గంజాయి రవాణా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు

మనతెలంగాణ/హైదరాబాద్:రాష్ట్రంలో నాటుసారా, గంజాయిని సమూలంగా రూపుమాపాలన్న లక్ష్యంతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ముందుకెళుతోంది. ఈ నేపథ్యంలో వీటి రవాణాపై నిఘా పెంచింది. అందులో భాగంగా నాటుసారా, గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టేలా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది. అందులో భాగంగా ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్, డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా నాటుసారా తయారీ కేంద్రాలపై, గంజాయి అక్రమ రవాణాపై అధికారులు తమ సిబ్బందితో కలిసి వరుస దాడులను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాలోని నాటుసారాను తయారు చేస్తున్న నిర్వాహకులు, వారి అనుచరులపై వరుసగా కేసులను నమోదు చేయడంతో పాటు వారికి సామగ్రిని విక్రయిస్తున్న దుకాణదారులను అదుపులోకి తీసుకుంటున్నారు. దీంతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడంలో అధికారులు తమవంతు కృషి చేస్తున్నారు.

రూ. 25 లక్షల నాటుసారా తయారీ బెల్లం

ఇప్పటికే నాటుసారా అధికంగా తయారయ్యే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, నల్లగొండ, వరంగల్ జిల్లాలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం నిఘా పెంచింది. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క రోజులోనే రూ.25 లక్షల నాటు సారా తయారీ బెల్లాన్ని, వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు పలువురిని అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర లాతూర్ నుంచి నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లికి అక్రమంగా తరలివస్తున్నటువంటి 5 లక్షల బెల్లం తో పాటు పదిలక్షల విలువ చేసే ఆలంను పట్టుకున్నారు.

కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తున్న బెల్లం

ఇదే ఉమ్మడి జిల్లా హైదరాబాద్ నుంచి వనపర్తి జిల్లాలోని కల్వకుర్తి కొల్లాపూర్ ప్రాంతాలకు కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తున్న బెల్లం, ఆలంతో పాటు రెండు వాహనాలను, వ్యక్తులను అరెస్ట్ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తన సిబ్బంది కలిసి దాడులు నిర్వహించి పది లక్షల 83 వేల 700 విలువచేసే బెల్లం ఆలం వాహనాలను స్వాధీనం చేసుకొని నిందితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరిపై కేసులు నమోదు చేశారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సైతం

గత నెలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మట్టంపల్లి, చింతలపాలెం, మేళ్ల చెర్వు మండలాల్లోని పలు గ్రామాల్లో నల్గొండ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 23 లీటర్ల నాటుసారాతో పాటు300 కిలోల బెల్లం, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎర్రకుంట తండాకు చెందిన బానోతు శ్రీను నుంచి 5 లీటర్లు, బానోతు హనుమ నుంచి 3 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలోని ఓ ఇంట్లో 300 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన చిత్తలూరి లక్ష్మీ సారా విక్రయిస్తుండగా ఆమె వద్ద నుంచి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మట్టంపల్లి మండలంలోని అవిరేణికుంట తండా, సుల్తానాపూర్ తండా, రామచంద్రపురం తండాల శివార్లలో దాచిన సుమారు 900 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. మట్టంపల్లి మండలం కాల్యవల్లి తండాకు చెందిన బానోతు కోట, బానోతు సోముడు వాహనంపై10 లీటర్ల సారా తరలిస్తుండగా బానోతు కోటను అరెస్టు చేసి ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు.

ఒరిస్సా నుంచి నగరానికి తరలిస్తున్న గంజాయి స్వాధీనం

ఒరిస్సా మాల్కోనగిరి నుంచి హైదరాబాద్ దూలపేట్ ప్రాంతానికి అక్రమంగా రవాణా అవుతున్న 47.5 గంజాయిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం పక్క సమాచారంతో నిందితులను పట్టుకున్నారు. దూలపేట్‌కు చెందిన ఓ వ్యక్తి ఐరన్ కోర్ సరఫరా చేసే ట్రిప్పునకు రూ.20 వేలు చెల్లిస్తూ నల్లగొండ జిల్లా చిట్యాల వరకు ఆ గంజాయిని తీసుకువచ్చే విధంగా ఏర్పాట్లు చేసుకున్నాడు. చిట్యాల నుంచి మరో లారీలో ఈ గంజాయిని తరలిస్తుండగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేసి లారీతో సహా నిందితులను పట్టుకున్నారు. ఈ ఘటనలో రూ.10 లక్షలు విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేసి, లారీ, కారు, ఆటోను సీజ్ చేశారు. ఇప్పటివరకు ఆ స్మగ్లర్ 400 కిలోల గంజాయిని ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా రవాణా చేసినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు.

ప్రభుత్వ బడులను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతాం

మంత్రి జూపల్లి కృష్ణారావు

మన తెలంగాణ/ కొల్లాపూర్ రూరల్: గురుకుల పాఠశాలల సీట్ల కోసం ఏ రకంగానైతే ప్రయత్నిస్తున్నారో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం ఎగబడే విధంగా అన్నిరకాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గంలోని సింగోటం, కొండూరు, పెద్ద దగడ, పెద్దమార్ గ్రామాల పాఠశాలలను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేస్తామని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు, వివిధ వర్గాలను కలుపుకొని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం సంబంధిత పాఠశాలల, పిఆర్ అధికారులతో నాలుగు పాఠశాలలో తక్షణమే తీసుకోవాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలలో కావలసిన పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని, వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ ఆయా మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న కవిత జ్యుడీషియల్ కస్టడీ

మన తెలంగాణ/హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ సోమవారం ముగియనున్నది. ఇడి, సిబిఐ రెండు కేసుల్లోనూ సోమవారం విచారణ జరగనున్నది. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం 2గంటలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే విషయంపై రౌస్ అవెన్యూ కోర్టు విచారించనున్నది. జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో కవితను కోర్టు ముందు ఇడి, సిబిఐ హాజరు పరిచే అవకాశం ఉంది. ఆమెను వర్చువల్ గానా? భౌతికంగా హాజరు పరచాలో అధికారులు సోమవారం నిర్ణయం తీసుకోనున్నారు. మార్చి 26 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో కవిత ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం విధానంలో కవిత పాత్రపై ఇడి ఇప్పటికే చార్జిషీట్ దాఖలు చేసింది. ఇడి చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై సిబిఐ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టనున్నది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో గతంలోజ్యుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడిగిస్తూ ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కవితకు మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించాలని కోర్టును ఇడి కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఇడి పేర్కొంది. దీంతో జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఇడి దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై మే 20న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు వెల్లడించింది.

యువతకు విదేశీ ఉద్యోగాల ఎర

మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న

ముఠా గుట్టు రట్టు

మన తెలంగాణ/హైదరాబాద్ : విదేశాల్లో ఉద్యోగాల ఆశ చూపి మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల ముఠాను విశాఖ పోలీసులు అరెస్ట్ చేశారు. డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో ఎపి, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ దేశాలకు హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఎపి నుంచి 150 మందికి పైగా తరలించారని, దాదాపు 5 వేల మంది యువత వివిధ దేశాల్లో వీరి చేతిలో ఉన్నారని నిర్ధారించినట్లు విశాఖ సిపి రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. ఈ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. నిందితులు ఫెడెక్స్, టాస్క్ గేమ్ పేరిట సైబర్ నేరాలు చేయడంలో అమాయకులను వాడుకుంటున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగుల నుంచి రూ.లక్షన్నర వరకూ వసూలు చేసి వీరిని కంబోడియాకు అక్రమ రవాణా చేస్తారని, అక్కడి ఏజెంట్‌కు రూ.80 వేలు ఇస్తారని, మిగిలినది వీరు తీసుకుంటారని వివరించారు. డేటా ఎంట్రీ ఉద్యోగాలు అని చెప్పి ఆన్ లైన్ స్కాంలు చేయాలని వీరికి ట్రైనింగ్ ఇస్తున్నారని వెల్లడించారు. కంబోడియాకు వెళ్లిన వారు ఒత్తిళ్లకు లొంగి స్కామ్‌లు చేసే వారికి 600 డాలర్లు ఇస్తారని, మాట వినకుంటే వారిని చిత్ర హింసలు పెడతారని చెప్పారు.

ఈ ముఠా ఆగడాలు రెండేళ్లుగా సాగుతున్నాయని.. ఇప్పటికే కేసు గురించి కంబోడియా ఎంబసి సిబ్బందికి తెలిపినట్లు వెల్లడించారు. శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి, రాజమండ్రి, అమలాపురం, తుని, పలాస, కలకత్తా నుంచి నిరుద్యోగ యువత వీరి ఉచ్చులో చిక్కుకున్నారని వెల్లడించారు. ఇక్కడి నుంచి అక్రమంగా తరలించిన యువత అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి దర్యాప్తునకు కంబోడియాలోని భారత ఎంబసి సహకారం తీసుకుంటామని వివరించారు. ఈ ముఠా వెనుక ఎవరున్నారో ఆరా తీస్తున్నట్లు చెప్పారు. విదేశాల్లో ఉద్యోగం అనగానే నిరుద్యోగులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, ఏజెంట్ల చేతుల్లో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విదేశీ ఉద్యోగాల ఉచ్చులో చిక్కుకోకండి: సజ్జనార్

మనతెలంగాణ/హైదరాబాద్: నిరుద్యోగులు విదేశాల్లో ఉద్యోగాలంటే గుడ్డిగా నమ్మవద్దని టిఎస్ ఆర్టీసి ఎండి సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఉద్యోగాలంటూ కాంబోడియాకు తీసుకెళ్తూ నిరుద్యోగులతో చైనా కంపెనీలు బలవంతంగా సైబర్ నేరాలు చేయిస్తున్నాయని ఆయన తెలిపారు. వారిని నిర్బంధించి అక్కడి నుంచి ఇండియాలో జాబ్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ స్కామ్స్, క్రిప్టో కరెన్సీ మోసాలు చేయాలని బెదిరింపులకు దిగుతున్నాయన్నారు.

వారిని అక్కడ వ్యసనాలకు బానిసలుగా చేసి వారి జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో ఉద్యోగాలు లక్షల్లో సంపాదన అని నిరుద్యోగులను నమ్మించి కాంబోడియాకు విక్రయిస్తున్న ముఠాను తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కమిషనరేట్ పోలీసులు పట్టుకున్నారని ఆయన చెప్పారు. ఈ కేసులో ముగ్గురు ఏజెంట్లను అరెస్ట్ చేశారని, కాంబోడియాకు దాదాపు 5 వేల మందిని వారు పంపించారన్నారు. ఇలాంటి ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఉద్యోగం ఇస్తామని అనగానే నమ్మి విదేశాలకు వెళ్లి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని ఆయన సూచించారు.

కుమార్తెను హతమార్చిన తలిదండ్రుల అరెస్ట్

మన తెలంగాణ / సిరిసిల్ల ప్రతినిధి : మతిస్థిమితం లేని కుమార్తెను హతమార్చిన తల్లిదండ్రులను అరెస్ట్ చేసినట్లు సిరిసిల్ల జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఆదివారం సిరిసిల్లలో మీడియాతో ఆయన మాట్లాడుతూ... తంగళ్లపల్లి మండలం, నేరెళ్ల గ్రామానికి చెందిన చెప్యాల నర్సయ్య (49), చెప్యాల ఎల్లవ్వ (43) కుమార్తె ప్రియాంక ఈ నెల 14న అనుమానాస్పదంగా మృతి చెందింది. దీనిపై విచారణ జరిపి ప్రియాంక మృతికి ఆమె తల్లితండ్రులే కారణమని తేల్చి వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ప్రియాంక మానసికస్థితి బాల్యం నుండి బాగా లేకపోగా ఆమె తల్లితండ్రులు వైద్యం చేయించి, దేవాలయాలు తిప్పి బాగు చేయించి నంగునూరు మండలం, దర్గపెల్లికి చెందిన పృథ్వీ అనే వ్యక్తికి ఇచ్చి 2020లో వివాహం చేశారు. వారికి ఒక బాబు (13 నెలలు) ఉన్నాడు. ఈ దశలో మళ్లీ ప్రియాంక మానసిక స్థితి బాగులేకపోవడంతో తల్లిదండ్రులు తమ ఇంటికి తీసుకుని వచ్చి వైద్యం చేయించే ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోవడంతో ఈ నెల 14న ఇంటిలో ఉరి వేసి హతమార్చారని అన్నారు. గ్రామస్థులు, గ్రామ కార్యదర్శి ప్రియాంక మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేయగా విచారణ చేపట్టి ప్రియాంక మృతికి ఆమె తల్లిదండ్రులే కారణమని తేల్చినట్లు తెలిపారు. నిందితులు కూడా తమ నేరాన్ని అంగీకరించారన్నారు. అవగాహన రాహిత్యం వల్లనే ప్రియాంక హత్య జరిగిందని ఆయన అన్నారు.

యాదాద్రి క్షేత్రం భక్తజన సంద్రం

● భక్తుల రద్దీతో సాయంత్రం బ్రేక్ దర్శనం రద్దు

మన తెలంగాణ/యాదాద్రి : తెలంగాణలోని ప్రసిద్ధి యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహుడి క్షేత్రం ఆదివారం భక్తజన తాకిడితో భక్తజనసంద్రాన్ని తలపించింది. శ్రీలక్ష్మీ నరసింహస్వామి దర్శనార్థమై యాదాద్రి క్షేత్రానికి భక్తజనులు పోటెత్తారు. వేసవి సెలవులు, వారంతపు సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి స్వామి, అమ్మవార్ల దర్శనార్థం తరలివచ్చిన భక్తులతో నారసింహుడి క్షేత్రం కిటకిటలాడింది. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించారు. శ్రీస్వామి, అమ్మవార్లకు అర్చన, అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు దర్శనానికిఅనుమతించారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకొన్నారు. ఆలయంలో జరిగిన సుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణం, నిత్యబ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణపుష్పార్చన, సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని మొక్కులను చెల్లించుకున్నారు. స్వామివారి సర్వదర్శనానికి ధర్మదర్శనానికి 4 గంటల సమయం పట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు. యాదాద్రి కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని కూడా భక్తులు సందర్శించి స్వామి వారిని దర్శించుకొని తరించారు. అనుబంధ ఆలయమైన శ్రీపాతగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో జరిగే నిత్యపూజలలో పాల్గొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. భారీగా తరలివచ్చిన భక్తులతో స్వామి వారి దర్శన క్యూలైన్లు, ప్రసాద విక్రయ కేంద్రం, సత్యనారాయణస్వామి వ్రత మండపం, కల్యాణకట్ట, స్వామివారి పుష్కరిణితో పాటు కొండపైన రద్దీగా మారాయి.

ఆలయ నిత్యరాబడి..

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి నిత్యరాబడి రూ.85,33,262 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రసాద విక్రయం ద్వారా రూ.26,88,850, ప్రధాన బుకింగ్ ద్వారా రూ.12,32,800, బ్రేక్ దర్శనం ద్వారా రూ.6,41,400, వీఐపీ దర్శనం ద్వారా రూ.16,95,000, కొండపైకి వాహనాల ప్రవేశం ద్వారా రూ.10,00,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.1,40,296, కల్యాణకట్ట ద్వారా రూ.2,01,000 తో పాటు ఆలయంలోని తదితర శాఖలు, పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం నుండి ఆదాయం సమకూరినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.



శ్రీలక్ష్మీ నరసింహుడి దర్శనానికి భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో భక్తుల కు దర్శన ఇబ్బందులు కలగకుండా ఉండేవిధంగా సాయంత్రం 4 నుండి 5 గంటలవరకు ఉన్న బ్రేక్ దర్శనాన్ని రద్దు చేస్తూ ఆలయ ఇఒ భాస్కర్ ని ర్ణయం తీసుకున్నారు. ఉదయం బ్రేక్ దర్శనం కొనసాగించినప్పటికీ భక్తుల రద్దీతో సర్వదర్శనం భక్తు లు ఇబ్బందులు పడకుండా ఉండాలని సాయంత్రము బ్రేక్ దర్శనం రద్దు చేసినట్లు తెలిపారు.

Repco Home Finance

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

నిజామాబాద్ బ్రాంచ్: ఇం.నెం.5-6-533/5ఎ, కోటూరి కాంప్లెక్స్, 1వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, నిజామాబాద్- 503002

రుణగ్రహీతలకు/హామీదారులకు నోటీసు

రుణగ్రహీత: 1. శ్రీ బాదావత్ వినోద్ కుమార్ తండ్రి శ్రీ రూప్లా ఎల్, 5-85, నడిమి తాండ, దూస్గాల్, డిచ్‌పల్లి మండలం, నిజామాబాద్, తెలంగాణ- 503175 మరియు తేజశ్రిని ఎలక్ట్రికల్స్ చర్మ్, నిజామాబాద్- 503001. సహ-రుణగ్రహీత: 2. శ్రీమతి బాదావత్ వీరా బాయి భర్త శ్రీ ఎల్.వినోద్ కుమార్, 5-85, నడిమి తాండ, దూస్గాల్, డిచ్‌పల్లి మండలం, నిజామాబాద్, తెలంగాణ- 503175. 3. శ్రీ బాదావత్ బాజులాల్ నాయక్ తండ్రి శ్రీ ప్రతాప్ ఎస్, ఇం.నెం. 5-27, మల్యాగల్, నిజామాబాద్- 503206 మరియు రితి షాపీ, నిజామాబాద్- 503175.

సర్/మేడమ్

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీస్

మీకు తెలియజేయునది ఏమనగా కంపెనీ రిగువ తెలిపిన వివరాల ప్రకారం మీకు రుణం మంజూరు చేయడమైనది.

రుణ పరిమితి	ఇంటిస్థలో నిర్మాణం పథకం క్రింద తేదీ: 30.03.2022 గల రుణ ఖాతా నెం. 24118600003945 సంబంధించి రూ.14,60,542/-ఆ మంజూరు చేయబడినవి.
రావల్సిన బకాయి మొత్తం	రూ.15,60,828/- మరియు 16.02.2024 నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు.

రిప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి సదరు రుణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా మీరు రుణ ఒప్పందమును అమలు చేసారు మరియు అలాగే పైన వివరించబడిన ఆస్తి యొక్క ప్రైలిలో దీక్స్ డిపాజిట్ చేయడం ద్వారా చట్టబద్ధ తనఖాను కల్పించుచున్నారు.

ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ దూలపే మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు దూస్గాల్ గ్రామం యొక్క గ్రామపంచాయితీ పరిధిలోని నిజామాబాద్ జిల్లా, డిచ్‌పల్లి మండలం, దూస్గాల్ గ్రామం వద్ద ఉన్న ప్లింత్ ఏరియా: (1488.21) చ.అ.లు, 484.00 చ.గ.లకు సమానమైన ఎ.0-0400 గుం.ల విస్తీర్ణము గల దూస్గాల్ గ్రామ శివారులోని సర్వే నెం.254/ఎ/2లో కలిగి ఉన్న భూమిలోని భాగము గల సాలగా మార్కబడిన భూమిపై నిర్మితమైన, నూతన గృహం యొక్కదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బంతి లాయి భూమి, దక్షిణం: పసుల్ రావు భూమి, తూర్పు: రోడ్డు, పడమర: రవన్ సింగ్ భూమి.

రుణమును తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున, అదనపు వడ్డీని చెల్లించుటకు కూడా మీరు బాధ్యులై ఉన్నారు. బకాయి మొత్తం రూ.15,60,828/- మరియు 16.02.2024 నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలతో తిరిగి చెల్లించుటకు 24.02.2024న చల్లం క్రింద కంపెనీ వారికి తనఖాలో ఉన్న రేమీడియేషన్ తిరుగు రశీదుతో కూడిన రిజిస్ట్రర్డ్ పోస్ట్ ద్వారా మీ అందరికీ నోటీస్ పంపడమైనది.

మీరు రుణమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు మరియు ఖాతాను క్రమబద్ధీకరణ నిర్వహించుటలో కూడా విఫలమైనారని మేము గమనించడం జరిగినది. మేము మీ ఖాతాను 29.11.2023న నిరర్థక ఆస్తిగా వర్గీకరించినాము. పైన తెలిపిన మొత్తమును చెల్లించుటకు మీరు బాధ్యులై ఉన్నారు.

మేము మీపట్ల కారుణ్యముగా ఈ నోటీస్ తేదీ నుండి 60 (అరవై) రోజులలోగా పైన తెలిపిన బాకాయి మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా కంపెనీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మాకు సంక్రమించిన అధికారములు క్రింద మాకు ఉన్న పెట్టిన సెక్యూర్డ్ అస్తుల స్వాధీనతను చేయవలసి వస్తుంది. ఇందులో లీజ్, అసైన్‌మెంట్ అమ్మకం ద్వారా బదిలీ చాకుతో కొనుగోలు సెక్యూర్డ్ అస్తుల స్వాధీనతను చేయడానికి, సెక్యూర్డ్ అస్తుల నిర్వహణను చేపట్టుట, మీ నుండి సెక్యూర్డ్ అస్తుల నిర్వహణకు ఎదురౌ వచ్చిన నిమిత్తంలో అధికారములు రిప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఉన్న మరియు మీ నుండి రావల్సిన బాకాయి మొత్తం నిమిత్తం పై అస్తుల రాబడుల నిర్వహణ చేయడమును.

సెక్యూరిటైజేషన్ యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ అస్తి యొక్క అమ్మకం లేదా లీజ్ కొరకు నిర్ణయించి వేరేగా సమయములో సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిలు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌కే నెచ్చెలిగ అస్తి వ్యయాలు, చార్జిలు మరియు ఖర్చులతో మీరు చెల్లించినట్లయితే సెక్యూర్డ్ అస్తి యొక్క అమ్మకం లేదా లీజ్ కొరకు ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదని గమనించగలరని మేము మీకు తెలియజేయడమైనది.

తేదీ: 20.05.2024 అధీకృత అధికారి, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

OMKARA ASSETS RECONSTRUCTION Pvt. Ltd.

ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

CIN No.U67100TZ2014PTC020363

నమోదిత కార్యాలయం: 9, ఎం.పి. నగర్, 1వ స్ట్రీట్, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607, ఫోన్ నెం.04212221144.

కార్పొరేట్ కార్యాలయం: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎస్.వి. కేల్కర్ మార్గ్, ఆర్.ఇ. గడ్డపి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి- 400028.

(అనుబంధం-IV-A) (రూల్ 8(6) నిబంధనలను చూడుము)

స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము కొరకు బహిరంగ ప్రకటన

వేలము తేది : 05 జూన్, 2024

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ సహ- రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకీకమునకు తెలియజేయునది ఏమగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టిన క్రింద తెలిపిన (సెక్యూర్డ్ అస్తి(లు)) స్థిరాస్తులను మేనేజర్స్ డివిఎన్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనము చేసుకున్నారు. ది లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్ (ప్రస్తుత డివిఎన్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్) యొక్క తేది : 30.11.2023 నాటి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు)ల అసైన్డ్ రుణమును సెక్యూరిటైజేషన్ అండ్ అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ మరియు రిజిస్ట్రర్ కార్యాలయము, 9, ఎం.పి.నగర్, 1వ స్ట్రీట్, కొంగునగర్ ఎక్స్‌టెన్షన్ తిరుపూర్- 641607 మరియు కార్పొరేట్ కార్యాలయం : కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎస్.వి. కేల్కర్ మార్గ్, ఆర్.ఇ. గడ్డపి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి- 400028 మరియు ఓంకార పిఎస్ 07/2023-24 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా ప్రస్తుతపరిస్తా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నమోదైన కంపెనీల చట్టం 1956 క్రింద ఇన్‌కార్పొరేట్ అయిన కంపెనీగా మెస్సర్స్ ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL)కు అసైన్డ్ చేసినారు.

తదుపరి సెక్య